## క్లుప్తంగా

### రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జగన్ మోహన్‌రావు ఎన్నిక



హన్మకొండ అర్బన్ : తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎన్నమనేని జగన్ మోహన్‌రావు మంగళవారం ఏకగ్రీవంగా ఎంపికయ్యాడు. ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీఓ అసోసియేషన్ కో–ఆర్డినేటర్‌గా, సహకార శాఖలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ హోదాలో పని చేస్తూ తెలంగాణ సహకార శాఖ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేస్తున్నాడు. ఎంప్లాయీస్ జేఏసీ మాజీ చైర్మన్ పరిటాల సుబ్బారావు, టీజీఓ జిల్లా అధ్యక్షుడు సుధాకర్, కారం రవీందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్‌కుమార్, కిరణ్‌కుమార్ గౌడ్, కోలా రాజేష్ తదితరులు అభినందించారు.

### కాంగ్రెస్‌లో ఎన్‌ఆర్‌ఐ చేరిక



న్యూశాయంపేట : తెలంగాణ ఉద్యమకారుడు వరంగల్ నగరానికి చెందిన బీఆర్‌ఎస్ ఎన్‌ఆర్‌ఐ సెల్ సీనియర్ నాయకుడు ఎంఏ.ఖలీల్ హైదరాబాద్‌లో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వరంగల్ నగరంలో ఖలీల్ చారిటబుల్ ట్రస్ట్ సంస్థను ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థులకు ఆర్థికసాయం అందిస్తున్నారు. బీఆర్‌ఎస్ మైనారిటీలకు ఇచ్చిన హామీలను విస్మరించడంతో కలత చెందిన ఆయన కాంగ్రెస్‌లో చేరినట్లు ఖలీల్ తెలిపాడు.

### బీజేపీ విజయ సంకల్పయాత్ర


హన్మకొండ: బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన విజయయాత్రలో భాగంగా ఈ నెల 29, మార్చి 1వ తేదీల్లో వరంగల్, భూపాలపల్లి, ములుగు, హనుమకొండ జిల్లాల్లో పర్యటన సాగనుంది. రాష్ట్రంలోని అన్ని లోక్‌సభ నియోజకవర్గాల్లో యాత్ర జరిగేలా కార్యక్రమం పార్టీ ఖరారు చేసింది. రాష్ట్రాన్ని అయిదు జోన్‌లుగా విభజించి మంగళవారం యాత్ర చేపట్టారు. ఈనెల 29న నర్సంపేట, నల్లబెల్లి, ములుగు, మల్లంపల్లి, జాకారం, భూపాలపల్లి, రేగొండ, పరకాలలో జరుగుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి. మార్చి 1న పరకాల, ఆత్మకూర్, వరంగల్ వెంకట్రామ జంక్షన్, స్టేషన్‌రోడ్, పోచమ్మ మైదాన్, హనుమకొండ చౌరస్తా, మీదుగా మడికొండ వరకు యాత్ర సాగనుంది.

### యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా పవన్



హన్మకొండ చౌరస్తా: యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా హనుమకొండలోని అడ్వకేట్స్ కాలనీకి చెందిన తోట పవన్‌ను నియమిస్తూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. హనుమకొండ ప్రజాభవన్‌లో మంగళవారం పవన్ నియామక ఉత్తర్వులను ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి చేతులమీదుగా అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే నాయిని, యూత్ కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రేపల్లె రంగనాథ్, అలువాల కార్తీక, పల్లె రాహుల్‌రెడ్డిలకు పవన్ కృతజ్ఞతలు తెలిపారు.

### దళితమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా మహేందర్



మడికొండ: బీజేపీ దళితమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా కాజీపేట మండలం మడికొండకు చెందిన గద్దం మహేందర్‌ను మంగళవారం నియమించినట్లు బీజేపీ దళిత మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొండేటీ శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించిన కొండేటీ శ్రీధర్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్‌కు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మకు కృతజ్ఞతలు తెలిపాడు.

### అయోధ్య సేవలో యోగానంద్

ఖిలా వరంగల్: నగరంలోని రంగశాయిపేటకు చెందిన కొల్లూరి యోగానంద్ అయోధ్యలోని బాలరామమందిర ప్రారంభం నుంచే దర్శనానికి వచ్చే భక్తులకు విశేష సేవలందిస్తున్నాడు. 1992 నుంచి కరసేవకుడిగా పనిచేసి రామమందిర నిర్మాణం కమిటీతో ప్రశంసలు అందుకున్నాడు. విశ్వహిందు పరిషత్ పిలుపు మేరకు రాముడికి సేవ చేసేందుకు ఇటీవల అయోధ్యకు బయల్దేరి వెళ్లాడు. మంగళవారం విశ్వహిందు పరిషత్ సేవకుల కలిసి ఆయన సేవలో నిమజ్జనమయ్యాడు.

# అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

కాజీపేట: పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణను రూపొందించడంతో పాటు అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గ్రేటర్‌లోని 62, 63వ డివిజన్లలో మంగళవారం మున్సిపల్, కూడా అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. పలు కాలనీల్లో గత కొంత కాలంగా అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 63వ డివిజన్ జూబ్లీ మార్కెట్‌లోని ప్రభుత్వ స్థలం, ప్రధాన రహదారి, 62వ డివిజన్ ఎస్సీ కాలనీ, బోడగుట్టలో పాదయాత్ర చేసి ప్రజలతో సమస్యలపై చర్చించారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో తగిన నిధులను మంజూరు చేయించి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ,టీపీసీసీ కార్యదర్శి సయ్యద్ రజాలీ, మాజీ కార్పొరేటర్లు అశోక్, కుమారస్వామి, స దానందం, ఎండి.అంకూస్, అస్గర్, రాజయ్య, సిరిల్ లారెన్స్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



కాజీపేట: ప్రజాసమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

### విద్యార్థులు మెళకువలు నేర్చుకోవాలి

హన్మకొండ: విద్యార్థులు విషయ పరిజ్ఞానంతో పాటు మెళకువలు నేర్చుకోవాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ అశోక్ కాలనీలోని విజన్ జూనియర్ కళాశాలలో జేఈఈలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఈఈ మెయిన్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో పోటీకి ధీటుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని అధ్యాపకులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ లింగంపల్లి నవనీతరావు, రెడ్‌క్రాస్ సొసైటీ పాలకమండలి సభ్యుడు ఈ.వి.శ్రీనివాస్, కళాశాల డైరెక్టర్ పటోళ్ల ప్రదీప్ రెడి, అధ్యాపకులు పాల్గొన్నారు.



హన్మకొండ: విద్యార్థులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### పరామర్శ

కాజీపేట రూరల్ : పట్టణంలోని 47వ డివిజన్ బోడగుట్టలో సీఎం సహాయనిధి నుంచి సర్జరీ చేసుకున్న విద్యార్థి ల్యాదెల్ల అభిరామ్‌ను మంగళవారం వరంగల్ పశ్చిమ మ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పరామర్శించారు. అనారోగ్యంతో నిమ్స్‌లో చికిత్స పొందుతున్న అభిరామ్‌కు సీఎం సహాయనిధి నుంచి రూ.2.50 లక్షలు మంజూరు చేయించగా వైద్యులు చికిత్స చేశారు. చికిత్స చేసుకొని ఇంటికి వచ్చిన అభిరామ్‌ను, తల్లిదండ్రులను ఎమ్మెల్యే పరామర్శించి వారికి తానున్నానని భరోసా ఇచ్చారు.

# 'పది'లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

- ఏసీపీ డాక్టర్ జితేందర్‌రెడ్డి

హన్మకొండ: పదో తరగతిలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఏసీపీ డాక్టర్ ఎం.జితేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండలోని అంబేడ్కర్ భవన్‌లో హనుమకొండ డిస్ట్రిక్ట్ అన్‌ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (హడుప్సా) ఆధ్వర్యంలో గ్రావిటీ కళాశాల సౌజన్యంతో పదో తరగతి విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి, పరీక్ష రాసే విధానం, ఎలాంటి ప్రశ్నలకు సమాధానాలు ఎలా రాయాలి, ఎలా ప్రిపేర్ కావాలి వంటి అంశాలను నిపుణులు వివరించారు. కార్యక్రమంలో ఏసీపీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ సంవత్సరం పదో తరగతిలో ఫలితాల్లో రాష్ట్రంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. ప్రతి విద్యార్థి 10 జీపీఏ సాధించాలనే లక్ష్యంతో చదువుపై మక్కువ పెంచుకుని ఇష్టంగా చదువుకుని పరీక్షలు రాయాలన్నారు. రిటైర్డ్ డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్, ఆదర్శ లా కళాశాల చైర్మన్ బూర విద్యాసాగర్ మాట్లాడుతూ హడుప్సాలోని పాఠశాలలు మధ్య, దిగువ తరగతి విద్యార్థులకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన విద్యను అందిస్తున్నాయన్నారు. 10 జీపీఏతో ఉత్తీర్ణులైన విద్యార్థులను ఆదర్శ లా కళాశాల ద్వారా ఘనంగా సన్మానిస్తామన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ జితేందర్‌రెడ్డిని హడుప్సా ప్రతినిధులు సన్మానించారు. హడుప్సా జిల్లా అధ్యక్షుడు వర్ధమాను జనార్దన్ హడుప్సా ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, కోశాధికారి డి.శంకర్, ముఖ్య సలహాదారులు టి.బుచ్చిబాబు, పి.వేణుమాధవ్, ప్రోగ్రాం కన్వీనర్లు వెంకట్‌రెడ్డి, వి.సి. రామారావు, టి.రాజేశ్వర్‌రావు, ఎం.ప్రభాకర్ రెడ్డి, ఎం.సంతోష్ రెడ్డి, పి.సతీష్ కుమార్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.




ఏసీపీని సన్మానిస్తున్న హడుప్సా ప్రతినిధులు

# రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

కేయూ క్యాంపస్ : సామ్రాజ్యవాద ఫాసిస్టు సందర్భంలో రాజ్యాంగాన్ని రక్షించుకోవడం తక్షణ కర్తవ్యం అని ఆలిండియా కిసాన్‌సభ (ఏఐకెఎస్) రాష్ట్ర కమిటీ సభ్యుడు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ నాయకుడు ఎం.చుక్కయ్య అన్నారు. మంగళవారం హనుమకొండలోని యూనివర్సిటీ లా కళాశాలలో సామ్రాజ్యవాద, ఫాసిస్టు సందర్భంలో రాజ్యాంగవాదం అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇంతటి గడ్డు పరిస్థితుల్లో రాజ్యాంగం పరిరక్షించుకోవటం అవసరం అన్నారు. అందుకనుగుణంగా న్యాయకళాశాల విద్యార్థులు ప్రజాస్వామిక వాదులుగా ఉండాలన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ నాయకులు బొట్ల చక్రపాణి, ఉప్పలయ్య, వెంకట్ మాట్లాడుతూ నియంతృత్వ బీజేపీ ప్రభుత్వం హయాంలో రాజ్యాంగం లక్ష్యాలను తన ఉనికిని కోల్పోతూ వస్తుందన్నారు. ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, సహాయకార్యదర్శి స్టాలిన్ మాట్లాడుతూ సామాజిక బాధ్యత కలిగిన న్యాయ విద్యార్థులు చట్టాలను కేంద్రప్రభుత్వం తీసుకొస్తున్న సవరణపై అవగాహన చేసుకోవాలని పిలుపునిచ్చారు. సదస్సులో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కల్యాణ్, విద్యార్థులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఏఐకేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు చుక్కయ్య

### నూతన కమిటీ ఎన్నిక

ఈ సదస్సులో యూనివర్సిటీ న్యాయ కళాశాల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా మైసమ్మ అభిరామ్, పి.అరుణ్‌కుమార్ కార్యవర్గసభ్యులుగా సూరం అనూష, రాకేష్, స్టాలిన్, సాయితేజ, తేజస్విలు ఎన్నికయ్యారు.

### తీర్మానాలు ఇవి

ఈ సదస్సులో న్యాయకళాశాల విద్యార్థులలందరికీ హాస్టల్ వసతి కల్పించాలని, నూతన జాతీయ విద్యావిధానం 2020ని రద్దు పర్చాలని, విద్యారంగానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో 10 శాతం, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలన్నారు. అలాగే ప్రభుత్వ యూనివర్సిటీలను బలోపేతం చేయాలని తీర్మానం చేశారు.

# ఓటరు నమోదును వేగవంతం చేయాలి

- డిప్యూటీ సీఈఓ అబ్దుల్ హమీద్



ఖిలా వరంగల్ : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించిన ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఈఓ అబ్దుల్ హమీద్ ఆదేశించారు. ఈసీ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశపు హాల్‌లో కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఈ ఆర్వోలు, ఏఈఆర్వోలతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక నిర్వహణలో భాగంగా డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఈ 24న ఉందని వెల్లడించారు. మార్చి 14 వరకు పెండింగ్ అభ్యంతరాలను స్వీకరించాలని, ఏప్రిల్ 4న తుది జాబితా ఉంటుందని వివరించారు. సమావేశంలో నర్సంపేట ఆర్డీఓ కృష్ణవేణి, ఎలక్షన్ సూపరింటెండెంట్ విశ్వనారాయణ, ఏఈఆర్‌ఓలు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతపై దృష్టి సారించాలి



డీటీసీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న స్వరూప్‌రెడ్డి

ఖిలా వరంగల్: ప్రైవేట్ విద్యాసంస్థల బస్సుల యజమానులు విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఏకాగ్రతపై డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు, అందుకు స్కూల్ బస్సుల ఓనర్స్ సహకారం అందించాలని వరంగల్, హన్మకొండ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ పుప్పాల శ్రీనివాస్ సూచించారు. మంగళవారం హన్మకొండ రవాణాశాఖలో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనసీట్ల పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా వరంగల్ ప్రైవేట్ విద్యాసంస్థల బస్సుల ఓనర్స్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గాదె స్వరూప్‌రెడ్డి డీటీసీని మార్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డీటీసీని కలిసిన వారిలో ఎంవీఐలు రమేష్‌రాథోడ్, వేణుగోపాల్‌రెడ్డి, కిషోర్‌బాబు, ఏఎంవీఐ విజయశాంతి, ప్రైవేట్ విద్యా సంస్థల బస్సుల ఓనర్స్ వేణుగోపాల్‌రెడ్డి, హైమద్, ప్రసాద్, రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి

హన్మకొండ అర్బన్ : రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ వరంగల్ విభాగ్ కన్వీనర్ ఎ.నిఖిల్, జిల్లా కన్వీనర్ ఆరేపల్లి సుజిత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏబీవీపీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం జిల్లాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నాయకులతో ధర్నా, నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాళ్ల పల్లె అరుణ్, జోనల్ ఇన్‌చార్జ్ శ్రవణ్‌కుమార్, నాయకులు గాంధీ, రోహిత్, సాయిప్రకాష్, మణికంఠ, రేవంత్, అభిరాం, భరత్, వంశీ, పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట నిరసన చేస్తున్న ఏబీవీపీ నేతలు

## సంక్షిప్త సమాచారం

### సైన్స్ టాలెంట్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

కాశీబుగ్గ సెంటర్ : రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొనే విద్యార్థులను ఎంపిక చేసినట్లు డీఈఓ వాసంతి, జిల్లా సైన్స్ అధికారి కట్ల శ్రీనివాస్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఫిజిక్స్, బయాలజీ టీచర్స్ ఫోరం బాధ్యులు ఈనెల 17న మండల స్థాయి, 20న జిల్లాస్థాయిలో ఆన్‌లైన్ పోటీలు నిర్వహించారు. 8వ తరగతి విభాగంలో ఖానాపురం మండలం అశోక్‌నగర్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి బి.గౌతం, 9వ తరగతి విభాగంలో వరంగల్ కృష్ణాకాలనీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి బి.విష్ణువర్ధన్‌సింగ్ ప్రథమ స్థానం సాధించారు. ద్వితీయ, తృతీయ స్థానాలను కృష్ణాకాలనీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ముదాసిర్, నెక్కొండ టీఎస్‌ఆర్‌ఎస్ విద్యార్థిని సిరిచందన, నర్సంపేట బాలుర జెడ్పీ పాఠశాల విద్యార్థి జశ్వంత్, వంచనగిరి మోడల్ స్కూల్ విద్యార్థిని తేజస్వీ సాధించారని తెలిపారు. ఈనెల 24న రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు విష్ణువర్ధన్‌సింగ్, గౌతమ్ ఎంపికైనట్లు వివరించారు. అనంతరం విజేతలకు ప్రశంసపత్రాలు, షీల్డ్‌లు అందజేసి అభినందించారు.

### క్రైస్తవులపై దాడిచేసిన వారిని శిక్షించాలి

నయీంనగర్ : ఫిబ్రవరి 14న చేవేళ్ల నియోజకవర్గ పరిధిలోని జానువాడలో క్రైస్తవులపై దాడి చేసి చర్చిని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ట్రైసిటీ క్రిష్టియన్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ డాక్టర్ దామెర ఐజెక్ అన్నా రు. మంగళవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మళ్లీ దాడులు జరగకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని ట్రైసిటీ క్రిష్టియన్ ఫెలోషిప్ డిమాండ్ చేస్తోందన్నారు.

### ఉద్యోగావకాశం కల్పించాలి

ఎంజీఎం : ఎంజీఎం ఆస్పత్రిలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వర్తిస్తూ మృతిచెందిన ఉద్యోగుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని తెలంగాణ ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం నాయకులు బత్తిని సుదర్శన్‌గౌడ్ కోరారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు టీఆర్‌ఎస్ అనుబంధ కార్మిక విభాగానికి రాజీనామా చేసి ఐఎన్‌టీయూసీ అనుబంధ సంఘంలో ఎంజీఎం బ్రాంచి అధ్యక్షురా లు ప్రే మలత ఆధ్వర్యంలో 50మంది ఐఎన్‌టీయూసీలో చేరారు.

### విద్యార్థినుల మృతికి కారకులను శిక్షించాలి

హన్మకొండ: నల్గొండ జిల్లా భువనగిరి ఎస్సీ బాలికల వసతి గృహంలో పదో తరగతి విద్యార్థినుల ఆత్మహత్యకు కారణమైన వ్యక్తులను శిక్షించాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ జిల్లా కన్వీనర్ ఆరెపల్లి సుజిత్ డిమాండ్ చేశారు. మంగళవారం హసన్‌పర్తి మండలం భీమారం ప్రధాన రహదారిపై ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. సుజిత్ మాట్లాడుతూ విద్యార్థినుల ఆత్మహత్య కేవలం ప్రిన్సిపాల్, వార్డెన్ నిర్లక్ష్యంతోనే జరిగాయని ఆరోపించారు. కేవలం వారి తప్పును కప్పిపుచ్చుకోవడానికి విద్యార్థినిల ఆత్మహత్య కు తాము కారణం కాదంటూ యాజమాన్యం బుకాయిస్తుందని ధ్వజమెత్తారు.

### ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ

ఖిలా వరంగల్ : 20వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యాథ్స్ ఒలింపియాడ్–24 పరీక్షల్లో వరంగల్ ఫోర్ట్‌రోడ్డులోని టాలెంట్ హైస్కూల్ విద్యార్థులు ఎస్. శ్రీకృతి, ఎస్.తేజవర్ధన్‌రెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబర్చి స్టేట్ 1, 2వ ర్యాంకు సాధించారు. ఈ మేరకు హైదరాబాద్ రవీంద్రభారతి ఆడిటోరియంలో జయప్రకాశ్‌నారాయణ, వరంగల్ ఎన్‌ఐటీ డైరెక్టర్ చేతుల మీదుగా గోల్డ్, సిల్వర్ మెడల్స్ అందుకున్నట్లు హైస్కూల్ ప్రిన్సిపాల్ ముక్కెర రవీందర్ తెలిపారు. మంగళవారం హైస్కూల్ ప్రాంగణంలో మెడల్స్ సాధించిన విద్యార్థులకు బహుమతి పురస్కారం అందజేసి ప్రిన్స్‌పాల్ అభినందించారు.

### అమ్మవారిపేట జాతరను విజయవంతం చేయాలి

కరీమాబాద్: గ్రేటర్ వరంగల్ పరిధిలోని అమ్మవారిపేట సమ్మక్క–సారలమ్మ జాతరను విజయవంతం చేయాలని జాతర కమిటీ సభ్యులు కోరారు. ఉర్సులో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ క్రమంలోనే జాతర కమిటీ సభ్యులను కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

### సిరిసిల్ల రాజయ్యకు కార్యకర్తల ఘనస్వాగతం

కాజీపేట/మడికొండ: అసెంబ్లీ ఎన్నికల్లో చూపించిన స్ఫూర్తితో అందరం కలిసి కట్టుగా ఉంటూ రానున్న అన్ని ఎన్నికల్లోనూ మనమే విజయం సాధించేలా పనిచేద్దామని రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు. చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన మొట్టమొదటి జిల్లా పర్యటనకు వచ్చిన రాజయ్యకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కెఆర్ నాగరాజు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

### వేతనాల మంజూరుపై హర్షం

హన్మకొండ కల్చరల్ : గత ఆరు నెలలుగా దూపదీపనైవేద్య (డీడీఎన్)పథకం అర్చకులు వేతనాలు అందక ఇబ్బంది పడుతున్న క్రమంలో వేతనాల మంజూరు చేయడంతో హర్షం వ్యక్తం చేశారని రాష్ట్ర అర్చక ఉద్యోగ జాక్ చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ అన్నారు. రాష్ట్ర అర్చక ఉద్యోగ జాక్ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను కలిసి డీడీఎన్ అర్చకులు సమస్యలను వివరించి చర్చించారు. రాజయ్య స్పందిస్తూ వెంటనే ఆర్థిక కార్యదర్శి రామకృష్ణారావుతో సంప్రదింపులు జరిపి వేతనాలు విడుదల చేయాలని ఆదేశించారు.

### ఉపాధ్యాయుడి మృతికి నివాళి

విద్యారణ్యపురి: హనుమకొండలోని గోపాలపురం కాకతీయ కాలనీకి చెందిన పీజీ హెచ్‌ఎం మాలోతు గంగాధర్‌నాయక్ మృతి చెందాడు. మంగళవారం సాయంత్రం ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పోరిక ఈశ్వర్‌సింగ్ నాయక్, బానోతు నవీన్‌నాయక్, ఉదయ్‌సింగ్‌నాయక్‌లు గంగాధరనాయక్ మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు.

### కాలనీల్లో రెచ్చిపోతున్న ఆకతాయిలు

ఖిలా వరంగల్: వరంగల్ విద్యానగర్ కాలనీలో దొంగలు, ఆకతాయిలు రెచ్చిపోతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా భిక్షాటన పేరుతో కొంత మంది సంచరిస్తుండగా మద్యం మత్తులో యువకులు రహదారులపై చిందులేస్తున్నారు. ఇదేమని అడిగితే దాడులకు తెగపడుతున్నారు. అంతేకాకుండా రాత్రి మద్యం మత్తులో బైక్ సైలెన్సర్ల మోత, కేకలతో భయాందోళనలు కలిగిస్తున్నాయన్నారు. కాలనీల్లో పోలీసు నిఘా కరువైందని స్థానికులు చెబుతున్నారు. ఇదే తరహా ఘటన సోమవారం రాత్రి చాణిక్య విద్యానికేతన్ హైస్కూల్, కాలనీలో ఏర్పాటు చేసిన వై ర్లను కట్ చేసి సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. దీనిపై కాలనీ ప్రతినిధి అచ్చ వినోద్‌కుమార్ మంగళవారం మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

### పత్తి ధర రూ.7030

వరంగల్: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు సుమారు 7 వేలకు పైగా పత్తి బస్తాలు వచ్చాయి. పత్తి మద్దతు ధర రూ.7020లు ఉండగా మంగళవారం క్వింటాల్‌కు రూ.7030లు పలికింది. గత నెలాఖరు వరకు సీసీఐ పత్తిని కొనుగోలు చేసిన సమయంలో రైతులకు మద్దతు ధరలు లభించగా గత నెలాఖరుతో కొనుగోళ్లను నిలిపివేశారు. అప్పటి నుంచి క్వింటాల్ పత్తికి రూ.4500 నుంచి రూ.6900ల వరకు ధరలు పలికాయి. పత్తిలో తేమ శాతం తక్కువగా ఉంటే మద్దతు ధర కంటే ఎక్కువగా వస్తాయని అధికారులు తెలిపారు.

### శాస్త్రోక్తంగా విష్ణు సహస్ర పారాయణం

ఖిలా వరంగల్: భీష్మా ఏకాదశి సందర్భంగా మంగళవారం వరంగల్ శివనగర్‌లోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో శాస్త్రోక్తంగా విష్ణు సహస్ర పారాయణం నిర్వహించారు. రామాలయానికి భ క్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. శ్రీసీతారామచంద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మార్కెట్‌లో మారు బేరం

- లైసెన్సులు లేకుండానే కొనుగోళ్లు
- కొనుగోలు చేసి అక్కడే విక్రయిస్తున్న దళారులు
- దృష్టి సారించని సెగ్మెంట్ సిబ్బంది


వరంగల్: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో లైసెన్సులు లేని కొంత మంది దళారులు మిర్చిని కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలిసింది. రెండు రోజులుగా పెద్ద మొత్తంలో మిర్చి బస్తాలు రావడంతో దళారులు రంగంలోకి దిగి మార్కెట్‌కు వచ్చిన చిన్న, సన్నకారు రైతులు 5 నుంచి 15 బస్తాలు తెచ్చిన విషయాలను గమనించి వారి వద్దకు వెళ్లి కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలిసింది. అలా కొనుగోలు చేసిన బస్తాలను మళ్లీ అక్కడే మార్కెట్‌లోని లైసెన్సులు ఉన్న కొనుగోలుదారులకు విక్రయిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. తక్కువ ధరలకు కొనుగోలు చేయడం వల్ల చిన్న, సన్నకారు రైతులు ఆర్థికంగా నష్టపోతున్నట్లు తెలిసింది. మార్కెట్‌లోని మారు బేరం చేస్తున్న విషయాలను చాంబర్ ఆఫ్ కామర్స్ దృష్టికి వ చ్చినట్లు తెలిసింది. మార్కెట్‌లో జీరో దందా తో పాటు గిట్టుబాటు ధరలు రైతులకు వర్తింప చేసేందుకు మార్కెట్ అధికారులు సెగ్మెంట్లుగా విభజించి సిబ్బందిని నియమించా రు. మార్కెట్‌లో మారు బేరం యథేచ్ఛగా జ రుగుతున్నా సెగ్మెంట్ సిబ్బంది గమనించకపోవడం విస్మయానికి గురి చేస్తోంది. లైసె న్సు లేని వ్యక్తులతో ఎవరూ వ్యాపార లా వాదేవీలు నిర్వహించకూడదని, అలాంటి వారిపై మార్కెట్ కమిటీ చర్యలుతీసుకోవాలని చాంబర్ ప్రతినిధులు మా ర్కెటింగ్ అధి కారుల దృష్టికి తీసుకుపోయినట్లు సమాచారం.






# లింగన్న ఆశయాలను కొనసాగించాలి

ఖిలా వరంగల్/కాశిబుగ్గ: విప్లవ కార్మిక ఉద్యమ నేత, ఐఎఫ్‌టీయూ జాతీయ నాయకుడు కూరపాటి లింగన్న ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని, ఆయన మృతి కార్మికలోకానికి తీరని లోటని వరంగల్ ఉద్యమ నేత, న్యాయవాది తీగల జీవన్ గౌడ్ అన్నారు. హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో లింగన్న చికిత్స పొందుతూ సోమవారం రాత్రి తుదిశ్వాస విడిచాడు. పడమరకోట అమరవీరుల స్తూపంవద్ద ఐఎఫ్‌టీయూ నేతలు, పూర్వ ఉద్యమ మిత్రుల సంయుక్త ఆధ్వర్యంలో, కాశిబుగ్గ జంక్షన్‌లో లింగన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. మంగళవారం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. అనంతరం వరంగల్ పూర్వపు ఉద్యమ మిత్రులు ఆయనతో గడిపిన జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.



కాశిబుగ్గ: లింగన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మిత్రబృందం

### తాళ్ల పద్మావతి స్కూల్ వార్షికోత్సవం



కరీమాబాద్: వరంగల్ ఉర్సుగుట్ట సమీపంలోని తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. ఉన్నత చదువులు చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం, డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీ, చైతన్య, డాక్టర్ వరుణ్, వైష్ణవి, ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.